


ఆదివారం 16 ఆగస్టు 2026 పేజీలు : 04

# ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**పుట్టపర్తి ( వైద్యం ) ఆగస్టు :15 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ పెరేడ్ మైదానంలో 80వ స్వాతంత్ర వేడుకల సందర్భంగా, జిల్లా శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన, జిల్లాలోని విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో ఆ కట్టుకున్నాయి. పెరేడ్ మైదానంలో పోలీస్ శాఖలో అత్యున్నతమైన వజ్ర వాహనం, అగ్నిమాపక శకటం, వ్యవసాయ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో విపిజి రాంజీ పథకంలో, పండ్ల తోటలు పెంపకం, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్, స్వచ్ఛ భారత్ మిషన్, సంయుక్తంగా ఏర్పాటు చేశారు. విద్యాశాఖ శకటంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ,డిజిటల్ విద్య, సమగ్ర విద్య, ను శకటంలో ప్రదర్శనకు ఉంచారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంచార పశు వైద్య సేవ , అత్యవసర వాహనాలు, రైతు సేవా కేంద్రాల పనితీరు శకటంలో వివరించారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్, 104, 108, వాహన సేవలు గురించి ఈ శకటంలో ప్రదర్శించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటంలో తిమ్మమ్మ మర్రిమాను, లేపాక్షి నంది,నాగలింగం,పెనుగొండ కోట,కదిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, తిమ్మమ్మ మర్రిమాను, పుట్టపర్తి సత్య సాయి బాబా ప్రశాంతి నిలయం ,చైతన్య జ్యోతి మ్యూజియం. ఫోటోలు ద్వారా శకటంలో ప్రదర్శించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటంలో విద్యుత్ పునరుత్పాదక, సోలార్ విద్యుత్, విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించి, పర్యావరణాన్ని కాపాడే విధంగా ఏర్పాటుచేసిన శకటం. సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శకటాల ప్రదర్శనలలో మొదటి స్థానంలో విద్యాశాఖ శకటం, రెండవ స్థానంలో వ్యవసాయ శాఖ, మూడవ స్థానంలో పర్యాటక శాఖ సాధించుకున్నాయి.

**ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు.**

జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు పెరేడ్ మైదానంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సోల్జర్ల వేషధారణలో కదిరి ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ప్రదర్శించిన, పుణ్యభూమి నాదేశం అనే గీతానికి దేశ నాయకులు వేషాదరణలో విద్యార్థుల నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. బుక్కపట్నం కస్తూరిబా గాంధీ విద్యార్థుల సాంప్రదాయ నృత్య ప్రదర్శన, కదిరి స్పేస్ జూనియర్ కళాశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన, ఎం జె పి లేపాక్షి రిథమిక యోగ విద్యార్థుల యోగాసనాల ప్రదర్శన, గోరంట్ల గిరిజన బాలికల పాఠశాల విద్యార్థులు, పుట్టపర్తి కేజీబీవీ బాలికల పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ,పాడుదమా స్వేచ్ఛా గీతం స్వేచ్ఛా గీతం, నృత్యం, బుక్కపట్నం డైట్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎత్తర నీవు ఎగిసిన జెండా, అనే పాటకు ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు >> 3

# జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నడిపిస్తాం

- పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అంగరంగ వైభవంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్







స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 15 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నడిపిస్తామని రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించగా.. ఉదయం 09:02 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. అంతకుముందు అందరితో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ వందేమాతరం ఆలపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరేడ్ సందర్శన చేశారు. తదనంతరం సాయుధ దళాల పరేడ్ బృందంచే మార్చ్ ఫాస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మాలోల, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రజలకు సందేశమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు, జిల్లా ప్రజలందరికీ హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ రోజు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ, స్వాతంత్రాల కోసం ఎందరో అమర వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, వీర్ సావర్కర్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు ప్రాణాలను సైతం అర్పించిన త్యాగాలు, పోరాటాలు మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం. స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన త్యాగమూర్తులను మనం ఎన్నటికీ మర్చిపోరాదన్నారు.మన అనంతపురము జిల్లా నుండి పప్పూరు రామాచార్యులు, కైప సుబ్రమణ్య శర్మ, గుత్తి కేశవ పిళ్ళై, ఐదుకల్లు సదాశివన్, గుత్తి రామకృష్ణ, పెద్దగొంది కొండప్ప శ్రేష్టి, >> 3

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం

- కూటమి ప్రభుత్వం చొరవతో జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందుతోంది - రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సవిత

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ పరేడ్ మైదానంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కూటమి ప్రభుత్వం ప్రత్యేకత శ్రీ సత్యసాయి జిల్లాలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల అమలు మరియు లక్ష్యసాధనలో విశేషంగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఆయన ఆధ్వర్యంలో పని చేస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ మోర్య భరద్వాజ్, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐశ్వర్యవంతంగా, ఆరోగ్యవంతంగా, ఆనందకరంగా నిర్మించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకం 2025 ఆగస్ట్ 15 నుండి ఇప్పటి వరకు షుమారు 2.41 కోట్ల మంది మహిళలు, దివ్యాంగ శక్తి పథకం ద్వారా రెండు పాయింట్స్ 91 లక్షల మంది దివ్యాంగులు ఈ పథకం వినియోగించుకున్నట్లు తెలిపారు. తల్లికి వందనం పథకం కింద రూ.341.59 కోట్లు 2,27,728 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. దీపం 2.0 పథకం ద్వారా పేద కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ >> 3

# హిందూపురం అభివృద్ధికి బాలయ్య విశేష కృషి







జాతీయ జెండాతో వసుంధర దేవి, జెండావిష్కరణకు స్విచ్ ఆన్ చేస్తున్న దృశ్యం, 100 అడుగుల ఎత్తులో భారీ జెండా ఇదే

**భారీ జెండావిష్కరించిన వసుంధర దేవి**

**హిందూపురం ఆగస్టు 15 ప్రభాతవార్త**

హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విశేషంగా కృషి చేస్తున్నారని ఆయన సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. ఒక రోజు పర్యటనలో భాగంగా ఆమె హిందూపురం నియోజకవర్గంలో గురువారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముఖ్యంగా రైల్వే రోడ్డు సర్కిల్ ప్రాంతంలో మున్సిపల్ నిధులు రూ.10 లక్షల ఖర్చుతో 100 అడుగుల ఎత్తులో ఏర్పాటుచేసిన భారీ జాతీయ పతాకాన్ని ఆమె స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున నేతృత్వంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే పిఎ లు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ తో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్లు జెవి.అనిల్ కుమార్, రమేష్ కుమార్, రావిళ్ల లక్ష్మి, జిల్లా అదనపు ఎస్పీ మహేష్, జనసేన కన్వీనర్ ఉమేష్, బీజేపీ కన్వీనర్ ఆదర్శ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదికపై శాంతి పావురాలు ఎగరవేశారు. కోలాహలంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు ప్రసంగించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా దేశభక్తుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులతో కలిసి జాతీయ జెండా చేత పట్టుకొని ఆమె భారత్ మాతాకీ జై అంటూ ముందుకు నడిచారు. అనంతరం డిబి కాలనీలో నూతన పార్కును వసుందర దేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన చక్రవర్తి, టిడిపికి



కళాకారులతో నాయకులు

చెందిన దుర్గా నాని, ఎర్రగడ్ల పవన్ కుమార్, తలుపుల భార్గవ్, యుగంధర్ చింటూ, ఆమీన్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి సవిత, ఎమ్మెల్యే కందికుంట



జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త**

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి సౌకర్యాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర, బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు పేర్కొన్నారు. శనివారం కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల రైల్వే గేట్, షారున్ పాఠశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిభా పూలే రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్ర మంత్రి సవిత, స్థానిక ఎమ్మెల్యేక ందికుంట వెంకట ప్రసాద్‌లు >> 3

త్యాగాల ఫలితమే స్వాతంత్రం..

# భావితరాల ఉజ్వల భవిష్యత్తే మన లక్ష్యం

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**రాయదుర్గం ఆగస్టు 15 ప్రభాతవార్త**

ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, ప్రాణ బలిదానాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. ఆ మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ... భావితరాలకు ఉజ్వల భవిష్యత్ అందించటమే మన ముందున్న ప్రధాన లక్ష్యమని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ >> 3

# ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు





**అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 15 ప్రభాతవార్త**

స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాలైన లియో, టైగర్, షైనీ, విక్కీలు ముందుగా ఈ వేడుకలకు ముఖ్య అతిథి అయిన గౌరవ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కు డాగ్ లియో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన విధానం చాలా అద్భుతము అనంతరం గౌరవ వందనం చేశాయి. విన్యాసాలులో భాగంగా పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను వెలికి తీశాయి. పెద్ద పెద్ద ప్రమాదాలను తప్పించడానికి ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. ఆతర్వాత తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను సులువుగా చేశాయి. అనంతరం. అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారాలను పోలీసు జాగిలాలు స్వీకరించకుండా తిరస్కరించే విన్యాసం వీక్షకులను ఆకట్టుకుంది. ఈ నాలుగు జాగిలాలు పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను పసిగట్టడం, హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం మంగళగిరి ప్రత్యేకంగా శిక్షణ కూడా పొందాయి. హత్య దొంగతనం వంటి నేరాలు జరిగినప్పుడు నిందితులను ఏ విధంగా డాగ్ టీమ్స్ పట్టుకుంటాయి అనే విషయాన్ని డెమో ద్వారా అద్భుతంగా చూపించారు. ఈ డెమో అందరినీ అద్భుతంగా ఆకట్టుకుంది. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షణలో ఆర్ ఎస్ ఐ జాఫర్ ఆధ్వర్యంలో డాగ్ హ్యాండ్లర్స్ సూర్యనారాయణ, మనోహర్, భీమ్లానాయక్, పెద్దన్న లు జాగిలాల విన్యాసాలకు మంచి తర్ఫీదునిచ్చారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు





**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 15 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రెవెన్యూ శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ, డ్వామా, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్ శాఖలు తమ శాఖలలో జరుగుతున్న ప్రగతిని శకటాల రూపంలో తెలియజేశారు.

శకటాల ప్రదర్శనలో ప్రధమ బహుమతి వ్యవసాయ శాఖ, ద్వితీయ బహుమతి డ్వామా ,తృతీయ బహుమతి,పంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యాశాఖలు ప్రోత్సాహక బహుమతులు పొందాయి.అలాగే పోలీసు కవాతుకు సంబంధించి పురుష విభాగం మొదటి బహుమతి, మహిళా హోంగార్డ్ విభాగం ద్వితీయ జాగిలాల ప్రదర్శన కు మూడో బహుమతి లభించింది.



## మట్టి రోడ్ల రహిత తాలూకాగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం

- స్థానిక ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేష్

పావగడ, ఆగస్టు 15 ప్రభాతవార్త



ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

సంవత్సరంలోపు పావగడ తాలూకాలో సిసి రోడ్లు, తారు రోడ్లు నిర్మించి మట్టి రోడ్ల రహిత తాలూకాగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షులు హెచ్.వి వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం పావగడ పట్టణంలోని స్టేడియం మైదానంలో తాలూకా పాలనాయంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. పావగడ తాలూకా సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానన్నారు. తాలూకాలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సోలార్ పార్క్ నిర్మాణంతో తాలూకా ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా తహసిల్దార్ వై.రవి, ఈవో మధుసూదన్, బి.ఇ.ఓ రేణుకమ్మ సిడిపిఓ సునీత, మాజీ మున్సిపల్ సుధేష్ బాబు, శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ టెంకాయల రవి, వేలురాజ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



దేశ నాయకుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



దేశ నాయకుల వేషాధారణతో విద్యార్థులు

అగళి, ఆగస్టు 15 ప్రభాతవార్త

అగళి మండలంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అగళి కేజిఎ గుప్తా పాఠశాల కళాశాల విద్యార్థులు దేశ నాయకుల భారతమాత వేషధారణలో అగళి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించడంతోపాటు బస్టాండ్ ప్రాంతంలో దేశభక్తి గీతానికి చిన్నారులు చేసిన నృత్యం ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సమావేశంలో స్వాతంత్రం కోసం పోరాడిన నాయకుల గురించి మాట్లాడడం సభికులను మెప్పించింది. అనంతరం దేశనాయకుల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బాగా నృత్యం చేసిన బాగా మాట్లాడిన విద్యార్థులకు మెమొంటోలతో పాటు కళాశాల అధ్యక్షులు బీజీ గోవిందప్ప తన సొంత డబ్బులను ఒక్కో విద్యార్థికి 100 ప్రకారం నగదును ఇచ్చి ప్రోత్సహించారు. అగళి ఉన్నత పాఠశాల ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో జడ్పిటిసి ఉమేష్ వెళ్లి జెండా ఎగరవేశారు. ఎం.గొల్ల హట్టి గ్రామంలో ప్రత్యేకంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. తెలుగుదేశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ డైరెక్టర్ శిల్పా యాదవ్, డిఆర్‌డిఏ వెలుగు సిసి మల్లికార్జున, సిబ్బంది సంఘ సభ్యులు పాల్గొన్నారు. సంఘ సభ్యులకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రత్యేకంగా చీరలను బహుకరించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఆస్కరిస్తున్న తహశీల్దార్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్సై లోకేష్

కంబదూరు, ఆగస్టు 15, ప్రభాత వార్త

కంబదూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాలకిషన్, ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, ఎంపీపీ లక్ష్మీదేవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లోకేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వీరోచిత పోరాటాలు చేశారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు.భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుంటూ కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా ప్రాంతం, మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాటి నాయకులు నిస్వార్థంగా దేశానికి సేవ చేశారని, వారి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. దేశ ప్రగతికి విద్య ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి తిప్పయ్య తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శ్రీ బాబా అన్వరానంద పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 15, ప్రభాతవార్త



బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ తిప్పేస్వామి

కళ్యాణదుర్గం నియోజకవర్గవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ తిప్పేస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ఉన్నత పౌరులుగా ఎదగాలని, దేశ కీర్తిని ఇనుమడింపజేసే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పట్టణంలోని శ్రీ బాబా అన్వరానంద విద్యాలయంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, దేశభక్తి వంటి మంచి లక్షణాలను పెంపొందించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యురాలు అన్నపూర్ణ, లింగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పనుల జోరు

: ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ ఆగస్టు 15 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు, మాట్లాడుతూ:నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, అహోడ చైర్మన్ వరుణ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**స్మశాన వాటిక లేని గ్రామం ఉండకూడదు - చారిత్రక నిర్ణయం**

నియోజకవర్గంలోని దాదాపు 130 గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు శ్మశాన వాటికలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ప్రభుత్వం, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. బీడు భూములు,ప్రభుత్వ భూములను గుర్తించి, హద్దులు నిర్ణయించి మరీ ఆయా వర్గాలకు శ్మశాన వాటికల కోసం స్థలాలు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

**పేదలందరికీ ఇళ్ల స్థలాలు నారా లోకేష్ జన్మదిన కానుక :**

యువనేత, నారా లోకేష్ అన్న జన్మదినాన్ని పురస్కరించుకుని ఒకే రోజు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 10,000 ఇంటి పట్టాలను పేదలకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని అన్నారు. శ్మశాన వాటిక లేని ఊరు ఉండకూడదు..అనేదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. అలాగే, బీసీ, ముస్లిం సోదరుల సౌకర్యార్థం పెరల్ గ్రౌండ్ అధికారులతో మాట్లాడి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు విద్యుత్ కష్టాల నుండి విముక్తి - ఒకేరోజు 500 ట్రాన్స్‌ఫార్మర్లు అందజేత. నియోజకవర్గ అవసరాల నిమిత్తం మరో 900 ట్రాన్స్‌ఫార్మర్లు కావాల్సి ఉండగా, మడకశిర నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పావగడ రోడ్డులోని అహుడా లేఅవుట్‌లో రూ. 5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు, అహుడా చైర్మన్ శ్రీ వరుణ్,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి లతో కలిసి రేపు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా, మడకశిర మున్సిపాలిటీ పరిధిలో రూ. 3 కోట్ల వ్యయంతో సిసి రోడ్లు మరియు మురికినీటి డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

## ఉత్తమ రీ సర్వే డిప్యూటీ తహశీల్దారుగా రాంభూపాల్ రెడ్డి



ఉత్తమ అవార్డు అందుకుంటున్న రాంభూపాల్

గుడిబండ, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండల రీసర్వే డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న రాంభూపాల్ రెడ్డి ఉత్తమ రీసర్వే డిప్యూటీ తహశీల్దారుగా ఎంపికయ్యారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి,ఆర్డీవో నాగలక్ష్మి ప్రసన్న, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసమూర్తి చేతుల మీదుగా రాంభూపాల్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన సేవలను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పాల వెంకటాపురంలో స్వాతంత్ర దినోత్సవ దృశ్యం



ఎస్ కొండాపురంలో స్వాతంత్ర దినోత్సవ దృశ్యం

బ్రహ్మసముద్రం ఆగస్టు 15 ప్రభాతవార్త

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల వెంకటాపురంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సమస్యను ప్రతినిధులు వివరించగా అడిగిన వెంటనే స్పందించి స్కూలుకు తక్షణమే వాటర్ ప్లాంట్ మంజూరు చేసిన ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు పాల వెంకటాపురం గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తరఫున ధన్యవాదాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని ఎస్ కొండాపురంలో ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య పంచాయతీ కార్యదర్శి అనిత గ్రామ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- గ్రామాల్లో విద్యార్థులు దేశనాయకుల ఫోటోలతో ఊరేగింపు
- దేశనాయకుల వేషధారణలో చిన్నారులు



ఝాన్సీలక్ష్మీబాయి వేషదారణలో చిన్నారి రితిక



జెండాను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, ఆగస్టు 15 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంతో పాటు, మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జవహర్ నవోదయ విద్యాలయం,ఎంజె పిపాఠశాల, జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి జెండాను ఎగురవేశారు. మండల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరేంద్ర జెండాను ఎగురవేశారు. ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఈఓ నాగరాజు జెండా ఆవిష్కరించారు. లేపాక్షి పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఒ వాసుదేవరెడ్డి జెండాను ఎగరవేశారు. పులమతిలో 650 అడుగుల జెండాను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకుల సౌజన్యంతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కంచిసముద్రం ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు దేశనాయకుల వేషధారణలతో అందరినీ అలరించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అదేవిధంగా ఎంజెపి పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుందరరాజు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి అర్బన్ సిఐకి సేవా పురస్కారం



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సిఐ

గుత్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త

తన విధి నిర్వహణలో ప్రదర్శించిన అంకితభావానికి గుర్తింపుగా గుత్తి అర్బన్ సిఐ రామారావుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారాన్ని ప్రకటించింది. భారతదేశ 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పి జగదీష్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఆయనకు సేవా పురస్కారం లభించడం పట్ల ఎస్ఐలు సురేష్‌బాబు, అమీర్‌ఖాన్, పోలీసు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## గోరంట్ల నుంచి రూపొందించిన ఆంధ్రప్రదేశ్ జెండా ఆవిష్కరణ

- ఆజాదిక అమృత్ మహోత్సవం చైర్మన్ సోమశేఖర్‌శర్మ చేతుల మీదుగా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఆగస్టు 15 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాదిక అమృత్ మహోత్సవంలో నిర్వహించిన వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక జెండా ఉండాలన్న లక్ష్యంగా రాష్ట్రంలోనే మొదటిసారిగా రూపొందించిన నూతన జెండాను సోమశేఖర్‌శర్మ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు భక్తవత్సలం చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర సంస్కృతి తిరుమల ఆధ్యాత్మికత, ప్రభుత్వ లోగో సాంప్రదాయం ఉట్టి పడేలా కలర్లతో ఆంధ్రప్రదేశ్ నూతన జెండాను రూపొందించామని ఈ జెండాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతున్నామని కచ్చితంగా ఈ జెండా ప్రభుత్వం చేత నిర్ధారించబడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# 25 టు 26 అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వితరణ



గంగవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

బెలుగుప్ప ఆగస్టు 15 ప్రభాత వార్త

గంగవరం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు గన్నవరం గ్రామస్తులైనటువంటి విజయ్ కృష్ణ అన్నగారు 10000 రూపాయలు ఓంకారప్ప గారు పదివేల రూపాయలు డి.విశ్వేశ్వర గారు 1500 రూపాయలు సౌదామిని మేడం గారు 2000 రూపాయలు బ్రహ్మానంద రెడ్డి గారు 3000, పదవ తరగతి 1982వ బ్యాచ్ వారు 1016 ప్రతి సంవత్సరం 10వ తరగతులు స్కూల్ మొదటి, ద్వితీయ, తృతీయ వచ్చిన విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా మొదటి బహుమతి మస్తాన్ కు రెండో బహుమతి పవన్ కి మూడో బహుమతి ఆర్ హర్షవర్ధన్ కు హెడ్మాస్టర్ ఎం రామాంజనేయులుగా చేతుల మీదుగా వారి యొక్క తల్లిదండ్రులకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈరోజు స్వతంత్ర దినోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు విజయ్ కృష్ణ అన్న గారు చైర్మన్ ఎన్ రహీం గారు విక్కీ మారుతి ప్రసాద్ గారు రమేష్ గారు జెట్టి హరి గారు అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు అందరూ హాజరైనారు

## జై భజరంగబళి నమో ఆంజనేయ పాహిమాం

డి.హిరెహాళ్ ఆగస్టు 15 ప్రభాతవార్త



ప్రత్యేకా లంకారణలో బాలాలయ ఆంజనేయస్వామి

జై భజరంగబళి నమో ఆంజనేయ పాహిమాం పాహిమాం, జై రామదూత అంజనీపుత్ర వీరాంజనేయ మము కాపాడుము అంటూ భక్తుల నోట ఆంజనేయ స్వామి నామస్మరణం మారు మోగింది. శనివారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో మొదటి శ్రావణ శనివారం ను పురస్కరించుకొని భక్తులు బాలాలయ ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలి వచ్చి స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. మొదటి శ్రావణ శనివారం రోజున ఆలయ అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో బాలాలయ ఆంజనేయస్వామి విగ్రహమును వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగ అలంకరించారు. అర్చకులు ముందుగా స్వామివారి కి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, ఆకు పూజ, కలశాలంకరణ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు పూజలతో పాటు కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. బాలాలయ ఆంజనేయస్వామి ని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ, కొప్పళ తదితర జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకొని, కానుకలు సమర్పించుకుని స్వామివారి సేవలో తరించారు. దర్శనార్థమై వచ్చిన భక్తులకు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాణి ఆధ్వర్యంలో ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, ఎంపీటీసీ గంగాధర, స్వామి వారి భక్తమండలి సభ్యులు సౌకర్యాలు కల్పించారు. స్వామి వారి దర్శనార్థమై వచ్చిన భక్తులకు ఆర్ఎంపీ వైద్యులు రాతిబావి వంక హనుమంతరెడ్డి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ స్థానిక ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



బాలాలయ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

## రెవెన్యూ అధికారి పవన్ కుమార్

ఎక్సైజ్ సీఐగా ఉమాబాయి కి ఉత్తమ అవార్డు



అవార్డు అందుకుంటున్న సిఐ ఉమాబాయి వీఆర్వో పవన్

కనేకల్ ఆగస్టు 15 ప్రభాతవార్త

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు కనేకల్ గ్రామ రెవెన్యూ అధికారి పవన్ కుమార్‌కు ఉత్తమ గ్రామ రెవెన్యూ అధికారి అలాగే కర్ణాటక నుండి ఆంధ్రాకి అక్రమ మద్యం అరికట్టడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎక్సైజ్ సిఐ ఉమాబాయికి ఉత్తమ అవార్డు లభించింది. కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.కనేకల్ ఎక్సైజ్ సీఐ ఉమా బాయికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రశంసలు.. అక్రమ మద్యం అరికట్టడంలో ప్రతిభకు గుర్తింపు, విజయవాడలో కమిషనర్ చేతుల మీదుగా అవార్డు. కర్ణాటక నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి అక్రమంగా జరుగుతున్న మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని పరిరక్షించడం, నమోదైన కేసులు, స్వాధీనం చేసుకున్న వాహనాలను సకాలంలో పరిష్కరించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కనేకల్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్. ఉమాబాయికి రాష్ట్రస్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చెమకూరి, ఐఏఎస్., డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాహుల్ దేవ్ శర్మ, ఐపీఎస్. చేతుల మీదుగా సీఐ ఉమాబాయి ప్రశంసా పత్రం (కమండేషన్) అందుకున్నారు.అదేవిధంగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ సైతం కనేకల్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ ఆర్. ఉమాబాయి పనితీరును గుర్తించి జిల్లా స్థాయిలో ప్రశంసించారు. ఎక్సైజ్ శాఖ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, కర్తవ్య నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న ఉమాబాయి సేవలను శాఖ ఉన్నతాధికారులు అభినందించారు.ఈ సందర్భంగా సీఐ ఉమాబాయి మాట్లాడుతూ.. కనేకల్ ఎక్సైజ్ స్టేషన్‌కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడానికి స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బంది నిబద్ధత, సమష్టి కృషి ప్రధాన కారణమని తెలిపారు. అక్రమ మద్యం రవాణాను అరికట్టడంతో పాటు ఎక్సైజ్ చట్టాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.కనేకల్ ఎక్సైజ్ స్టేషన్ సీఐకి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రశంసలు లభించడం పట్ల ఎక్సైజ్ శాఖ సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

03ATP27_03ATP27.qxd 15-08-2026 PM 10:29 Page 1



## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన

**మొదటిపేజీ తరువాయి...** ప్రదర్శించిన తీరుకు ప్రజలు హర్షధ్వనాలు చేశారు. విద్యార్థులకు ఆయా బృందాల ప్రతినిధులకు మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మేమంటోలను అందజేశారు . ప్రతిబ కనబరిచిన విద్యార్థులను,వారు అభినందించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులకు ప్రశంసపత్రాలు మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, వీరి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, డి ఎం హెచ్ ఓ ఫైరోజే బేగం, ఐ సి డి ఎస్ ప్రమీల, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్యాగాల ఫలితమే స్వాతంత్రం.. భావితరాల ఉజ్వల భవిష్యత్తే మన లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** ఎందరో సమరయోధులు తమ జీవితాలను ఫణంగా పెట్టి సాధించిన స్వేచ్ఛా ఫలితాన్ని నేడు మనం అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. ఈ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు మరింత ఉజ్వలమైన భవిష్యత్తును అందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కంకణబద్ధమై పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి ఫలాలు సామాన్యుడికి చేరాలనే లక్ష్యంతో సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు సామాజిక భద్రత కల్పించే పింఛన్ల పంపిణీని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపుతున్న చిత్తశుద్ధి, మానవతా దృక్పథానికి ఇది నిదర్శనమన్నారు. వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు ప్రకాశం జిల్లాల్లో అభివృద్ధి మరింత వేగం పుంజుకోవాలని, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం ప్రగతి వెలుగులతో నిండాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే కాలవ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, పరిశీలాకులు గుర్రప్ప, మాజీ కౌన్సిలర్లు నటకశాల హనుమంతు, పోరాళ్ల పురుషోత్తం, కడ్డీపుడీ మహబూబ్ బాషా,బండి భారతి, ప్రశాంతి, సంపత్ కుమారి, పద్మ,బుళ్లారి జ్యోతి,డబ్బిడి శివ, కేపి దొడ్డి నాగరాజు,ధనర్జున, జమీల్ ఖాన్, ఇనాయత్,నాయకుల తిప్పేస్వమి ఆనంద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నడిపిస్తాం

**మొదటిపేజీ తరువాయి...** జీవరత్నమ్మ, ఆదిశేషయ్య, హంపన్న వంటి ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. అలాంటి త్యాగమూర్తులందరికీ ఈ సందర్భంగా నమస్సుమాంజలి ఘటిస్తున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ గారి దార్శనిక నాయకత్వంలో, స్వయం సమృద్ధి మరియు వికసిత్ భారత్ నిర్మాణం 2047 లక్ష్యంతో డిజిటల్ సాంకేతికత, మౌలిక వసతులు, సంక్షేమం, పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, మహిళలు మరియు యువత సాధికారత వంటి రంగాల్లో ఎన్నడూ లేని విధంగా దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు. అలాగే మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్రంతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి చేయగలుగుతున్నాం. జిల్లాను విజయవాడకు అనుసంధానించే ఎన్.హెచ్544డీ జాతీయ రహదారి పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు పి.యం. సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నాం. స్వాతంత్ర్య దినోత్సవ శుభదినాన జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్న పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ, న్యాయాధికారులు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, బ్యాంకర్లు, మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ నా అభినందనలు. పారదర్శకమైన పరిపాలనను సాగించడంలో జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను "స్వర్ణ అనంతపురము అగ్రస్థానంలో నిలిపేందుకు అంకితభావంతో కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, డిఆర్ఓ మలోల, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, జి.రామకృష్ణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, పద్మావతి, రమేష్ రెడ్డి, ఆర్డీఓ ప్రేమంత్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, డిఈఓ అయూబ్ హుస్సేన్, ఎస్ఎస్ఏ ఏపిసి శైలజ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపిఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డిసిఓ అరుణకుమారి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిఎస్ఓ శోభారాణి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, పట్టణానికి చెందిన ప్రముఖులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో 10 జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలుమంజూరు కాగా అందులో కదిరి కేటాయించడం విశేషమన్నారు. ఈ పాఠశాలను తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక చొరవ సంతోషించ దగ్గ విషయమన్నారు. బిసిల ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం, పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు ఆర్థిక యిబ్బందులు కారణంగా విద్య దూరం కాకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కార్పొరేట్‌కు ధీటుగా మెరుగైన వసతులు కల్పిస్తోందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల కదిరి నియోజకవర్గంకు రావడం ఇక్కడి విద్యార్థులు చేసుకున్న పుణ్యమని, ఈ పాఠశాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన వసతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. పాఠశాల మంజూరుకు సహకరించిన రాష్ట్ర మంత్రి సవితకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి రాజేంద్రనాథ్‌రెడ్డి, స్థానిక ఏబిసిడబ్ల్యూ, వివిధశాఖల అధికారులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్పీ క్యాంపు ఆఫీస్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ, అధికారులు

అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 15 ప్రభాతవార్త

దేశం కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు నిచ్చారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆయన శనివారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంచిపెట్టారు.



చిన్నారికి స్వీట్లు పంచుతున్న ఎస్పీ

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. త్యాగధనుల ఆశయాలను కొనసాగిద్దామన్నారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత కోసం అహర్నిశలు పాటు పడదామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మహా గజాలు - వాటి పరిణామ గాథ గ్రంథావిష్కరణ

అనంతపురం కల్చరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త



శ్రీహరి మూర్తిని అభినందిస్తున్న ఉపకులపతి

పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణపై విశేష కృషి చేస్తున్న రచయిత, పర్యావరణ వేత్త, పర్యావరణ హక్కుల కార్యకర్త, జర్నలిస్టు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి భూమిపుత్ర శ్రీహరి మూర్తిని విశ్వవిద్యాలయ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి ఘనంగా



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి తదితరులు

సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన రచించి న మహా గజాలు-వాటి పరిణామ గాథ" పరిశోధనాత్మక గ్రంథాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎన్.వి. జ్యోతికుమార్ ఆవిష్కరించారు. గ్రంథాన్ని ఆవిష్కరించిన అనంతరం ఉపకులపతి శ్రీహరి మూర్తి పర్యావరణ రచనా కృషిని అభినందించి, ప్రకృతి, జీవవైవిధ్యం, వన్యప్రాణుల సంరక్షణ వంటి అంశాలపై ఆయన చేస్తున్న పరిశోధనాత్మక కృషిని మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఇ.రమేష్ బాబు, రెక్టార్ బి.అనిత, ప్రిన్సిపాల్ డి.అంజనేయులు, ఆచార్యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొని శ్రీహరి మూర్తిని అభినందించారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల మౌలిక వసతుల మెరుగుదలకు కెనరా బ్యాంక్ చేస్తున్న సేవలు అభినందనీయం

- కెనరా బ్యాంకు ఉద్యోగులకు స్కాలర్ షిప్‌ల పంపిణీ
- మన్నీల గ్రామాన్ని దత్తత తీసుకుంటామని ప్రకటించిన కెనరా బ్యాంక్ అధికారులు



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త బ్యూరో

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అనంతపురం టవర్ క్లాక్ సర్కిల్, రీజినల్ ఆఫీస్‌కు చెందిన కెనరా బ్యాంక్ అధికారులు మన్నీల జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని ఉన్నత తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. పై తరగతుల్లో ఒక్కొక్కరికి రూ.5,000, దిగువ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3,000చొప్పున స్కాలర్‌షిప్ మొత్తాన్ని అందజేశారు. బ్యాంకు అమలు చేస్తున్న కెనరా విద్యా జ్యోతి పథకంలో భాగంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులైన చీఫ్ మేనేజర్ హేమంత్, ఏలేటి, మేనేజర్ రవి తేజ, అసిస్టెంట్ మేనేజర్ కల్యాణ్ చక్రవర్తి పాలగిరిలు మన్నీల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.ఎలియాజర్, స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, మన్నీల ఇన్‌చార్జ్ సర్పంచ్ తదితర అధికారులు పాల్గొన్నారు. స్కాలర్షిప్లు పొందిన వారిలో 6వ తరగతి లో పంజు జాహ్నవి,8వ తరగతి లో సాకే సన్విత, 9వ తరగతి లో సాకే మేఘన,10వ తరగతి లో పంజు అనుష్క ,సాకే యామిని ఉన్నారు. అంతేకాకుండాకెనరా బ్యాంక్ మన్నీల గ్రామాన్ని దత్తత తీసుకుంది. పాఠశాలలో బెంచీలు, ఫర్నిచర్ కొనుగోలు చేయడంతో పాటు వాష్‌రూమ్‌ల నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన తాత్కాలిక మంజూరు పత్రాన్ని ప్రొవిజనల్ శాంక్షన్ లెటర్ అందజేశారు.

## ఉత్తమ సేవకు రాష్ట్రస్థాయి ప్రశంస

అనంతపురం వైద్యం ఆగస్టు 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా అన్ని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనధికార కర్ణాటక మద్యం నాటు సార నివారణ లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నష్టం వాటిల్లకుండా చేసిన సేవలకు గుర్తింపుగా అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి రామ్మోహన్ రెడ్డికి రాష్ట్రస్థాయి ప్రశంస లభించింది స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ కేంద్రంగా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్ చామకూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు సిఐలు ఎస్ఐలు ఇతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి...** సిలిండర్లు అందజేస్తున్నాము. ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 3,62,251 మంది లబ్దిదారులకు మొత్తం రూ.138.76 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడింది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 38036 మందికి ఉచిత ఎల్ పి జీ కనెక్షన్లను ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పి.యం. కిసాన్ ద్వారా జిల్లాలో 2,65,040 రైతు కుటుంబాలకు రూ.179.35 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఇరిగేషన్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, వ్యవసాయ శాఖ ద్వారా ఎల్ నినో - ఉపశమన పద్ధతులు, వ్యవసాయంలో డ్రోనుల వినియోగం, పంటల బీమా పథకము, ఉద్యాన శాఖ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, , సూక్ష్మ నీటి సాగు, పట్టుపరిశ్రమ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ,జలవనరుల శాఖ , చిన్ననీటి పారుదల, హంద్రీనీవా సుజల స్రవంతి, ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్లు, స్వయం సహాయక సంఘాలు, గృహ నిర్మాణం, ఏపీ టిడ్కో, పరిశ్రమలు తదితర శాఖల అభివృద్ధి పనులను వివరించారు. అలాగే, జిల్లాలో భారీ రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు మొత్తం 1,679 ఎకరాల విస్తీర్ణంలో, సుమారు ..18,240 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న అతి భారీ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 9,235 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. చేనేత రంగంపై 33,206 మంది చేనేత కార్మికులు చేనేత కార్మికులకు ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద 50 సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులకు నెలకు రూ.4,000 చొప్పున ప్రభుత్వం పింఛన్ అందిస్తోంది. జూలై 2025 నెలలో, జిల్లాలో 12,712 మంది చేనేత కార్మికులకు రూ.5.84 కోట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. ధర్మవరం మెగా చేనేత క్లస్టర్ ఏర్పాటు కోసం రూ.35 కోట్ల ప్రతిపాదనలు పంపగా 14.81 కోట్ల రూపాయలు మంజూరు కాబడినవి. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ పథకం కింద ధర్మవరం చేనేతకు జాతీయ స్థాయి గుర్తింపు లభించడం మన జిల్లాకు గర్వకారణం అన్నారు. విద్యుత్, రోడ్లు మరియు భవనాలు, జాతీయ రహదారులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్), గ్రామీణ నీటి సరఫరా (ఆర్ డబ్ల్యూఎస్) , జలజీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ పారిశుద్ధం) శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ద్వారా నాటు సారా నిర్మూలన, వైద్య, ఆరోగ్య శాఖ, జననీ సురక్ష యోజన కార్యక్రమం, డా++ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం, అటవీ శాఖ, నగర వనం యోజన పథకం, పర్యాటక శాఖల ద్వారా అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు.

## క్రిసెంట్ పాఠశాలలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



జెండా పండుగను పురస్కరించుకుని వివిధ జెండా రంగులో దుస్తులతో చిన్నారులు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త

క్రిసెంట్ ఎఐ-పవర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన క్రిసెంట్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ కె.యం.షమీమ్ సఫీ ఉల్లా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో పాఠశాల కరెస్పాండెట్ కె.యం.షకీల్ షఫీ, సెక్రటరీ సమీనా సఫీ గారు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవభారత్ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాటకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థినీలు

నవభారత్ పాఠశాలలో 80వ జండా పండుగ కార్యక్రమం కనులపండుగలా నిర్వహించారు. మొదట ఎన్‌సిసి విద్యార్థుల పేరడ్‌తో కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశి భూషణ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మాట్లాడుతూ.. మనం ఈరోజు స్వేచ్ఛాయుత జీవనం సాగిస్తున్నామంటే అది ఎందరోత్యాగపురుషుల బలిదానమనితెలియచేసారు. ఈ కార్యక్రమంలో దేశనాయకుల కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిఠాయిల పంపకం, జాతీయగీతాలాపనతో విజయవంతంగాముగిసింది. ఈ కార్యక్రమంలో నవభారత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు అనిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త



జాతీయ జెండాకు వందనం చేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి

మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, దేశభక్తితో ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ఘనంగా చాటారు.

## ఎందరో త్యాగ దనుల పోరాట ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ

శింగనమల, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గోరంట్లమారుతి నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో త్యాగ దనుల పోరాట ఫలితమే నేడుమనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణ మూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, ఎంపిడిఓ భాస్కర్, పంచాయితీ కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, మాసుల్ చంద్రమోహన్, సి.వెంకటేష్, కుళ్లాయప్ప, మాసుల్ ప్రకాష్, మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, పెరవలి మాజీ సర్పంచు రాజు, పి-4 కోఆర్డినేటర్ రామలింగ, కోయగూర పెద్దన్న, కె.సత్యనారాయణ, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు

## ఎస్.వి.డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి

ఎస్.వి.డిగ్రీ, పీజీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశ స్వతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా. టి.శ్రీనివాసులు, ఏఓ ఎ.శ్రీనాథ్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ పీఓలు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న గ్రంథాలయ అధికారి కృష్ణ

శింగనమల, ఆగస్టు 15 ప్రభాతవార్త



అవార్డు అందుకుంటున్న గ్రంథాలయ అధికారి కృష్ణ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు వెంకట్, కార్యదర్శి శివశంకర్ చేతులు మీదుగా శింగనమల గ్రంథాలయ అధికారి జి.హరి కృష్ణ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సిబ్బంది, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న మాజీ సైనికులు, కుటుంబ సభ్యులు



అనంతపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త బ్యూరో

సైనికపురం నందు అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ పట్నం ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ తిమ్మారెడ్డి, మాజీ సైనికులతోపాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SILAR HAFEEZ AZMATHULLAH (Old name) S/o Silar Shaikshavali, R/o 31-112-1, Ganesh Nagar, Near Anganvadi School, Papampeta, Anantapur, Ananthapuramu (D), AP-515004, have changed my New name to SILAR HAFEEZ AZMATHULLA, hence forth I will be known as SILAR HAFEEZ AZMATHULLA (NewName) S/o Silar Shaikshavali.

04ATP13_04ATP13.qxd 15-08-2026 PM 10:12 Page 1



# కదిరిలో ఘనంగా స్త్రీ శక్తి విజయోత్సవ సభ

**- ఆర్టిసి బస్సులో ప్రయాణించిన మంత్రి సవిత, ఎమ్మెల్యే కందికుంట, రీజనల్ చైర్మన్ నాగరాజు**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

**కదిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త**

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తున్న స్త్రీ శక్తి పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఏపిఎస్ ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత, కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. స్త్రీ శక్తి పథకం అమలులోకి వచ్చిన ఏడాది కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 87.09 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయన్నారు. ప్రతిరోజు సగటున 23.09 లక్షల మంది మహిళలు స్త్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, మహిళలు ఉచిత ప్రయాణం కోసం ఏడాది కాంలో రూ.3,095 కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలు ఆత్మగౌరవాన్ని మరింత పెంచేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను నాయకులు క్షేత్రస్థాయిలో వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల ఆత్మగౌరవం, స్వేచ్ఛ యుత ప్రయాణానికి స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. అనంతరం మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే కందికుంట, ఆర్టిసి రీజనల్ చైర్మన్‌లు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ ఆర్టిసి అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర కమిషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బస్సులో ప్రయాణిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే కందికుంట, రీజనల్ చైర్మన్ పూల నాగరాజు

# తాడిపత్రిని నందనవనంగా మారుస్తాం

**- ఇంత పెద్ద జెండా ఎగురవేస్తామని కలగనలేదు - ప్రజలందరూ సహకరించాలి**

**- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి**





స్టెప్పులు వేస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి , శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 15 ప్రభాతవార్త**

తాడిపత్రిని నందనవనంగా మారుస్తామని అందుకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. పట్టణంలో కొత్త బ్రిడ్జి సమీపంలో శనివారం అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడిపత్రిలో ఇంత పెద్ద జాతీయజెండా ఎగురవేస్తామని కలలో కూడా ఊహించలేదన్నారు. దాదాపు వంద అడుగుల ఎత్తు స్థూపానికి 30 అడుగుల పొడవు ఉన్న జాతీయ జెండాను ఏర్పాటు చేయడం తాడిపత్రికే గర్వకారణమన్నారు. మనకు స్వాతంత్రం వచ్చి 79



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న విద్యార్థులు, పట్టణ వాసులు




వెల్‌కం టు తాడిపత్రి బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి తన పెదనాన్న జె.సి దివాకర్‌రెడ్డితో కలిసి వంద అడుగుల ఎత్తు వున్న స్థూపానికి 30 అడుగుల పొడవు ఉన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇందుకు సంబంధించి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ జెండా ఉన్న ప్రాంతాన్ని అత్యంత ఆకర్షణీయంగా గ్రీనరీతో తీర్చిదిద్దారు. తాడిపత్రికి వచ్చినవారు సెల్ఫీలు తీసుకునే విధంగా వెల్కమ్ టు తాడిపత్రి బోర్డును ఏర్పాటు చేసి చూపరులను ఆకట్టుకునేలా చేశారు. చిన్నారులతో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డిలు డాన్స్ చేసి అందరిని ఉత్సాహపరిచి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరాలు పూర్తయిందన్నారు. మనము కలలు కనేది చేతులతో చూపించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఇండియాలో అమలవుతున్న డిజిటల్ పేమెంట్ సిస్టం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో సాధ్యం కానీ డిజిటల్ పేమెంట్ సిస్టం ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో విజయవంతంగా అమలవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, ఎంఈఓ నాగరాజు, టిడిపి పట్టణ అధ్యక్షుడు టాటా హాజీబాష, సీనియర్ నాయకులు ఎస్‌వి రవీంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్‌పర్సన్ తలారి అరుణ, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు లక్కినేని ఆంజనేయులు, సత్యనారాయణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అహుడా - ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ మడకశిర లేఅవుట్‌లో మౌలిక వసతులకు శంకుస్థాపన...



అహుడా - ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ లేఅవుట్ ను శంకుస్థాపన ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు, అహోడా చైర్మన్ వరుణ్,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

**మడకశిర టౌన్ ఆగస్టు 15 ప్రభాతవార్త.**

మడకశిర పట్టణం పరిధిలోని ప్రధాన రహదారి లోని శనివారం టిడి.పల్లి క్రాస్ సమీపంలో ఏర్పాటు చేసిన అహుడా ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్, మడకశిర లేఅవుట్ లో మౌలిక వసతుల కల్పనకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు , అహుడా చైర్మన్ టిసి, వరుణ్ , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మడకశిర పట్టణ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు. స్మార్ట్ టౌన్‌షిప్ అభివృద్ధితో మడకశిర పట్టణానికి మరింత ఆధునిక రూపం రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్. మునిసిపల్ కమిషనర్ మురళి, జిల్లా కమిటీ నాయకులు ఓబులేసు, నాగేంద్ర, వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, మాజీ కౌన్సిలర్లు ఉమా శంకర్, విక్రమ్. టీడీపీ నాయకులు, మండల కన్వీనర్ దాసిరెడ్డి. పట్టణ అధ్యక్షుడు నాగరాజు. ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు. జనసేన పార్టీ నాయకులు వెంకటేష్ గుప్తా. శివాజీ. పవన్. ఆనంద్. కార్యకర్తలు, అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి బస్సులో ప్రయాణించిన సిండికేట్ నగర్ చేనేత కార్మికురాలు



**అనంతపురం రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీ శక్తి కార్యక్రమాని అధికారులు అమరావతిలోనిర్వహించగా ఈ కార్యక్రమంలో సీఎం నారాచంద్రబాబునాయుడు పాల్గొని మహిళలతోపాటు ఆర్టీసీబస్సు లోప్రయాణించారు. ఈ శ్రీ శక్తి కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుంచి అనంత రూరల్ మండలం రాచాన పల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దెల మంజునాథ్ భార్య సిండికేట్ నగర్ కు చెందిన చేనేత కార్మికురాలు బద్దెల సుశీల పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి బస్సు లోప్రయాణించి జిల్లాలో చేనేత కార్మికులకు అండగా నిలుస్తూ ప్రభుత్వంనేతన్న సేవ ద్వారా చేనేత కుటుంబాలు రూ. 25 వేలు వేసిన విషయాలను సీఎంకు వివరించి నేతన్న నేస్తం ద్వారా వచ్చిన అమోంట్ తో చేనేత కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నాయని ఆయనకు తెలిపారు.

# టీడీపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు జిల్లా నాయకులు కార్యకర్తలు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ఐసీ నరసింహులు, కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, అంబులెన్స్ రమేష్, కన్వీనర్ విజయకుమార్ ,గంగన్న ,గంగాధర్ నాయుడు, టీడీపీ నాయకులు, సుధాకర్, మారుతి, రాము కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 15 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్ ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జాతీయ పతాకావిష్కరణ చేసి.. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు అందరితో కలిసి జిల్లా కలెక్టర్ వందేమాతరం ఆలపించారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గత 10 నెలల కాలంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది అందరూ బాగా పనిచేశారని వారి సేవలను కొనియాడారు. ఆ తరువాత అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మాలోల, ట్రెజరీ డిడి రమణయ్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, డిఎస్ఓ శోభారాణి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, కలెక్టరేట్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకావిష్కరణ చేసిన డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య**



జెండా ఆవిష్కరించిన డిఐపిఆర్ఓ బాలకొండయ్య

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 15 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని ఆదిమూర్తినగర్ లో ఉన్న ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య జాతీయ పతాకావిష్కరణ చేసి.. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం కార్యాలయం అధికారులు, సిబ్బందితో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ప్రభాకర్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, ఏపిఆర్ఓ ఫక్రుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, కార్యాలయం సిబ్బంది చాంద్ భాష, సుహాసిని, కోటి, తాజుద్దీన్, భాస్కర్, కాసీం, నజీర్, రాజారావు, అమ్మన్ని, శైలజ, గంగ పాల్గొన్నారు.

# ఉత్తమ మేస్త్రీ అవార్డు కె.ఆర్.సురేష్ బాబుకు అభినందనలు



ఉత్తమ అవార్డు అందుకున్న మేస్త్రీని అభినందిస్తున్న కమిషనర్ జస్వంతరావు

**అనంతపురం ఆగస్టు15 ప్రభాతవార్త**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కె.ఆర్. సురేష్ బాబుకు ఉత్తమ మేస్త్రీ అవార్డు రావడం పట్ల నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు శనివారం అభినందించారు. నగరపాలక సంస్థలో మేస్త్రీగా విధులు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధతతో సేవలందిస్తున్న కె.ఆర్. సురేష్ బాబును ఉత్తమ మేస్త్రీగా ఎంపిక చేసి అవార్డుతో సత్కరించడం ఎంతో అభినందనీయమని, భవిష్యత్‌లో మరింత మెరుగైన సేవలు ప్రజలకు సేవలందించాలని సహచర కార్మికులు రాయుడు, బాలు, రామాంజి, శివకృష్ణ, రాంగోపాల్, శివయ్య, గంగాధర్‌లు ఆకాంక్షించారు.



ఉత్తమ జిల్లా ప్రజా రవాణా అధికారి అవార్డును మంత్రి పయ్యావుల కేశవ్ నుంచి అందుకుంటున్న శ్రీలక్ష్మి

# మీ భవిష్యత్ లక్ష్యాలు దేశానికి ఉపయోగపడాలి

**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**






మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త**

విద్యార్థులు నిర్దేశించుకునే భవిష్యత్ లక్ష్యాలు.. మనదేశానికి ఉపయోగపడేలా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత సూచించారు. రామగిరి మండలంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా వెంకటాపురంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వేడుకలు నిర్వహించుకున్నారు. జాతీయ జెండాలను అందజేస్తూ.. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వారికి వివరించారు. అనంతరం జాతీయ స్థాయి స్వారో డే సందర్భంగా కాకినాడ అటవీశాఖ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వెంకటాపురం గ్రామానికి చెందిన మహేష్‌గంగమ్మ కుమారుడైన యశ్వంత్ 8వ స్థానం సాధించారు. ఈనేపథ్యంలో వారు ఎమ్మెల్యే సునీతను కలవగా.. విద్యార్థితో పాటు తల్లిదండ్రులను కూడా అభినందించారు. అనంతరం రామగిరిమండలం పేరూరుజిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో ఎమ్మెల్యే సునీతకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల విద్యాధికారి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు అరవింద్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్రం వచ్చిందని.. వారిని ఎప్పటికీ మరువకూడదన్నారు. విద్యార్థులు, యువత చేతుల్లోనే మన దేశ భవిష్యత్తు ఉందని.. మీ కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని.. వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. మీరు ఎంచుకునే లక్ష్యాలు మీ భవిష్యత్ కోసం మాత్రమే కాకుండా దేశానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. బాగా చదవడం, క్రమశిక్షణతో జీవించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం అనేది మనకు ప్రాథమిక సూత్రాలు కావాలన్నారు. కులం, మతం, ప్రాంతం, భాష అనే భేదాలకు అవకాశం లేకుండా మనం మెలగాలన్నారు. దేశం కోసం ఎంతో కొంత మనం సేవ చేయాలన్నది మీకు ఇప్పటి నుంచే మనసులో బలంగా నాటుకుపోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి

**- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ - కదిరిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**




స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త**

కదిరి పట్టణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో, దారుల్ ఉనుం కుర్కాని మదరసాలో, ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎస్‌టి ఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొంటూ దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే కందికుంట చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌బాబు, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, దారుల్ ఉలుమ్ కుర్కానియా మదరసా నిర్వాహకులు, ఎస్‌టిఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి జెండా ఆవిష్కరించగా ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ కళాశతి, డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ శివనారాయణస్వామి, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు రెడ్డి శేఖర్, స్థానిక వ్యవసాయ శాఖ ఏడిఏ కార్యాలయంలో ఏడిఏ సనావుల్లా, వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రర్ శ్రీనివాసులు, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లు, అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ నిరంజన్‌రెడ్డి, రూరల్ సర్కిల్ కార్యాలయంలో రూరల్ సిఐ నరేంద్ర, రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టిఓ శ్రీనివాసులు, ప్రభుత్వ బాలికల పాఠశాలలో హెచ్‌ఎం, స్థానిక జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సలీమ్, బ్లూమూన్ పాఠశాలలో పాఠశాల చైర్మన్ మంచి శివశంకర్, వాల్మీకి పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, శాంతినికేతన్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ మోమిన్ సలీమ్‌బాషా, షిర్డిసాయి పాఠశాలలో కరస్పాండెంట్ పసుపులేటి సురేష్‌కుమార్, సిమ్స్ వైద్యశాలలో నిర్వాహకులు నిసార్ యాసిన్, సిపిఎం పార్టీ కార్యాలయంలో జిఎల్ నరసింహులు, సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి, జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి భైరవ ప్రసాద్, వైసిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బాబ్‌జాన్‌లు, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నల్లకోటుకు తలొగ్గిన నాలుగో సింహం..!..

**- అర్ధరాత్రి దాకా న్యాయవాదుల ఆందోళన.. - నడిరోడ్డు పైనే వంటావార్పు.. - ట్రాఫిక్ జామ్ తో నగర ప్రజల నరకయాతన.. - న్యాయవాదికి సారీ చెప్పిన సీఐ.. - అర్ధరాత్రి ఆందోళన ముగించిన లాయర్లు..**



అర్ధరాత్రి దాకా ఆందోళన చేస్తున్న న్యాయవాదులు ←

బాధితుడి వద్దకు వచ్చి సారీ చెబుతున్న సిఐ శ్రీకాంత్ యాదవ్ →



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 15 ప్రభాతవార్త**

జూనియర్ న్యాయవాది గౌతమ్ రాజు పై అనంతపురం రూరల్ సీ ఐ శ్రీకాంత్ యాదవ్ దాడి చేశారని ఆరోపిస్తూ తలపెట్టిన న్యాయవాదుల ఆందోళన శుక్రవారం ఉదయం నుండి అర్ధరాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట వందలాదిమంది లాయర్లు తమ విధులను బహిష్కరించి శుక్రవారం ఉదయం నుండి ఆందోళన బాట పట్టారు. అకారణంగా జూనియర్ లాయర్ గౌతమ్ రాజు పై దురుసుగా ప్రవర్తించడంతోపాటు దాడికి పాల్పడ్డారంటూ న్యాయవాదులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఎదుట బైఠాయించి సిఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్తత వాతవరణం నెలకొని లాయర్లకు పోలీసులకు మధ్య వివాదం ముదిరిపాకాన పడింది. దీంతో విషయం తెలుసుకున్న అనంతపురం నగర డిఎస్పి చంద్రశేఖర్ అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు లోని పాపంపేట సమీపంలో గల నరిగమ్మ గుడి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆ కారణంగా జూనియర్ లాయర్ పై సీఐ శ్రీకాంత్ యాదవ్ చేయించుకుని, అవమాన పరిచారని బాధితుడు, అతనికి మద్దతు పలికిన న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. ఈ నిబంధనలోనే సీఐపై ఉన్న అధికారులు సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలంటూ భీష్మించుకు కూర్చున్నారు. అయితే డిఎస్పి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ న్యాయవాదులు ససేమేరా ఒప్పుకోలేదు. అంతేకాకుండా నడిరోడ్డు పైన వంట వార్పు చేసి తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. దీంతో రోడ్డుపై లాయర్ల ఆందోళన ఉదృతం కావడంతో నగర ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నిత్యం రద్దీగా ఉండే కోర్టు రోడ్డు నందు లాయర్లు బైఠాయించడంతో ఎక్కడికి వాహనాలు అక్కడే బారులు తీరాయి. ఒక దశలో ఆగ్రహించిన ప్రజలు ఆందోళన చేస్తున్న న్యాయవాదులతో వాగ్వాదానికి దిగిన పరిస్థితి దాపురించింది. పోలీసులు లాయర్ల మధ్య జరుగుతున్న వివాదం మధ్యలో నగర ప్రజలు ట్రాఫిక్ అంతరాయం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నగర ప్రజలు వాపోయారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా తగ్గేదేలే అంటూ న్యాయవాదులు తమ పట్టును వీడలేదు. చివరకు అర్ధరాత్రి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ శ్రీకాంత్ యాదవ్ ఒక మెట్టు తగ్గారు. ఆందోళనకారుల వద్దకు వచ్చి జూనియర్ న్యాయవాది, బాధితుడు గౌతమ్ రాజుకు క్షమాపణలు చెప్పడంతో న్యాయవాదులందరూ శాంతించారు. దీంతో సుమారు 15 గంటల పాటు సాగిన ఆందోళకు ఫుల్ స్టాప్ పడింది.